సంపుటము - I
సమావేశము - I
నెం. 3

వెల రూ. 5.00
11 జూన్, 2014
బుధవారము,
(శక సం. 1936)
(జ్యేష్ఠం - 21).

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక

| | | | పేజి నెం. |
|---|---|---|---|
| 1. | గవర్నరుగారి ప్రసంగం (తెలుగు మరియు ఇంగ్లీషు) (అనుబంధము) | .. | 1-19 |

J-95

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

-------------

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (1వ శాసనసభ)

(మొదటి సమావేశము: మూడవ రోజు)

---

బుధవారము, జూన్ 11, 2014

---

(సభ ఉ. గం. 11.00 లకు ప్రారంభమైనది)

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

## సభా కార్యక్రమము

## తెలంగాణా రాష్ట్ర సాధన కొరకు జరిగిన ఉద్యమం గురించి

## గవర్నరుగారి ప్రసంగం

On arrival, at the entry point of the Hon'ble Speaker/Hon'ble Chief Minister, the Hon'ble Governor was received by the Hon'ble Chairman, Telangana Legislative Council, the Hon'ble Speaker, Telangana Legislative Assembly and the Secretary to the Telangana State Legislature.

A procession was then formed at the entry point of the Hon'ble Speaker/ Hon'ble Chief Minister and the Hon'ble Governor was led into the Assembly Hall by the aide-de-camp to the Governor in front and by the Hon'ble Chairman and the Hon'ble Speaker followed by the Secretary to the Governor and the Secretary to the State Legislature.

As the procession entered the Assembly Hall, all the Hon'ble Members rose from their seats.

On the Dais, the Hon'ble Chairman flanked to the left and the Hon'ble Speaker flanked to the right of the Hon'ble Governor. After playing the National Anthem, the Hon'ble Governor began his Address in Telugu at 11.02 a.m.

మాన్యశ్రీ అధ్యక్షా,

స్పీకర్ మహోదయా,

గౌరవ సభ్యులారా !

తెలంగాణ రాష్ట్ర ఉభయ సభల తొలి చారిత్రక సమావేశంలో ప్రసంగించడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ చిరస్మరణీయ సందర్భంలో కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులకు అభినందనలు, పరిషత్తు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

నిజానికి, ఈ రోజు విశేషమైనది. ఎందుకంటే, అనేక దశాబ్ధాలుగా అవిశ్రాంత కృషి మరియు ఉద్యమాలు చేసిన కోట్లాది తెలంగాణ ప్రజల కలలు సాకారమయ్యాయి.

అదే సమయంలో, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గత ఒకటిన్నర దశాబ్ధ సుదీర్ఘ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వందలాది యువత బలిదానాలను నా ప్రభుత్వం మరచిపోదు. వారికి వారి తెలంగాణ ప్రాంతంపై ఎంత ప్రేమ ఉందంటే వారు వారి భవిష్యత్తును, చదువును, మరియు తల్లిదండ్రుల మనోభావాలను కూడా పట్టించుకోలేదు. కేవలం, తమ భవిష్యత్తును మరియు ప్రాణాలను సైతం త్యాగం చేయడం ద్వారా కోట్లాది మంది తోటి తెలంగాణ ప్రజలకు మంచి భవిష్యత్తు ఉంటుందనే నమ్మకమే వారికి ప్రేరణ.

ఈ తెలంగాణ బిడ్డల బలిదానాలకు ఎవరూ విలువ కట్టలేరు. తెలంగాణ రాష్ట్రం కోసం వారి బలిదానాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి అమరుని కుటుంబానికి రూ. **10**లక్షల ఆర్థిక సహాయం చేయడానికి నా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. అంతేగాక, అట్టి ప్రతి కుటుంబంలో అర్హతగల ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడమవతుంది. అవసరమైన వారికి ఇళ్లను, వారి కుటుంబాలకు ఉచిత విద్యను మరియు ఆరోగ్య రక్షణను అందించడంతోపాటు వ్యవసాయ రంగంలో నిమగ్నమైన వారికి వ్యవసాయ భూమిని ఇవ్వడమవుతుంది.

పాలనా పద్ధతిని, ఆర్థిక వ్యవస్థను లంచగొండితనం ముఖ్యంగా రాజకీయ అవినీతి నాశనం చేస్తున్నదని నా ప్రభుత్వం విశ్వసిస్తున్నది. దీనిని నిర్మూలిస్తేనే తప్ప, అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరూ అనుభవించలేరు. అందువల్ల, ఎట్టి పరిస్థితులలోను రాజకీయ అవినీతిని సమూలంగా నిర్మూలించడానికి నా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని స్థాయిల్లో లంచగొండితనాన్ని నిర్మూలించేందుకు ఒక పారదర్శక వ్యూహాన్ని అమలు చేస్తున్నాం.

నా ప్రభుత్వం తెలంగాణాలోని సామాజిక వ్యవస్థలను పరిగణనలోకి తీసుకొని ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను రూపొందిస్తుంది. అయితే, ఏ రాష్ట్రానికి అయినా

అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ఉంటుంది. సంక్షేమాన్ని విస్మరించినపుడు అభివృద్ధికి అర్థం ఉండదని నా ప్రభుత్వం విశ్వసిస్తున్నది. లక్షలాది కుటుంబాలు ఇంకా దారిద్ర్యరేఖకు దిగువన ఉండడం మరియు మిలియన్ల సంఖ్యలో పిల్లలు మంచి విద్యను పొందే స్థితిలో లేకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ కారణంగానే, నా ప్రభుత్వం వచ్చే ఐదు సంవత్సరాలలో ఒక లక్ష కోట్ల రూపాయలను ఖర్చు చేయడం ద్వారా ఎస్.సిలు, ఎస్.టిలు, బి.సిలు, మైనారిటీలు మరియు సమాజంలోగల ఇతర వర్గాలలోని పేదల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించింది.

ఎస్.సిల సంక్షేమానికి సంబంధించి, గతంలో వివిధ ఎస్.సి సంక్షేమ కార్యక్రమాల నుండి ఆశించిన ఫలితాలను పొందలేకపోయామనే విషయాన్ని మీకందరికి తెలియ జేస్తున్నాను. అందువల్ల, ఆ పథకాలన్నింటి ఫలితాలను అర్హులు అనుభవించేలా చూడడానికి ఇపుడు నా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంది. వారి కళ్లల్లో ఆనంద కాంతులను చూడడానికి వచ్చే ఐదు సంవత్సరాలలో రూ. **50,000** కోట్లను నా ప్రభుత్వం కేటాయిస్తుంది. సాంఘిక సంక్షేమ శాఖలో ప్రత్యేక అంశ ప్రణాళికను అమలుచేసే ఒక ప్రత్యేక అంశ ప్రణాళికను అమలుచేసే ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తాం. ఎస్.సి సంక్షేమ పథకాల కోసం ఉద్దేశించిన నిధుల నుండి ఒక్క పైసా కూడా ఇతర వాటికి మళ్లింపు చేయడం జరగదని, ఎట్టి చౌర్యానికి అనుమతించమని హామీ ఇస్తున్నాను.

రాష్ట్ర జనాభాలో గిరిజన జనాభా తగినంత దామాషాలో ఉన్నందున విద్య మరియు ప్రభుత్వ ఉద్యోగాలలో **12** శాతం వరకు రిజర్వేషన్‌ను నా ప్రభుత్వం కల్పిస్తుంది. కైతి లంబాడీలకు మరియు వాల్మీకి బోయలకు ఎస్.టి. హోదాను ఇవ్వాలనే దృఢ సంకల్పంతో ఉన్నాం. తమ కోసం ఐ.టి.డి.ఎ.లను మంజూరు చేయాలని మైదాన ప్రాంతాల గిరిజనుల నుండి డిమాండు ఉందనే విషయం తెలుసు. ఈ విషయాన్ని పరిశీలించి త్వరలో సముచిత చర్య తీసుకుంటాం. లంబాడ తండాలను మరియు ఆదివాసి గూడెంలను పంచాయతీలుగా తిరిగి ఏర్పాటు చేయడమవుతుంది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలో వీలైనంత త్వరగా గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడమవుతుంది.

అదేవిధంగా, బి.సి. సంక్షేమానికి కూడా నా ప్రభుత్వం సమాన ప్రాముఖ్యత ఇస్తుంది. పటిష్ట యంత్రాంగం ద్వారా వచ్చే ఐదు సంవత్సరాలలో రూ. **25,000** కోట్లను ఖర్చు చేయడం ద్వారా బి.సి.ల సమగ్రాభివృద్ధిని చేపట్టాలని నిర్ణయించాం. బి.సి.లలో ఒక ప్రధాన భాగమైన నేతకారుల పరిస్థితిని మెరుగుపరచేందుకు గీతకారులు, చేనేతకారులు

మరియు ఇతర చేతి వృత్తుల వారి స్థితిగతులను అధ్యయనం చేసి వారి అభివృద్ధి కోసం సముచిత చర్యలు తీసుకోవడానికి వీలుగా ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నా ప్రభుత్వం నిర్ణయించింది.

తెలంగాణ ప్రాంతంలో వివిధ మతాలు, భాషలు మరియు సంస్కృతులకు చెందిన అనేకమంది ప్రజలు ఉన్నారు, ప్రజలు ఎల్లవేళలా సామరస్యంతో నివసిస్తున్నారు. తెలంగాణ ప్రాంతం "గంగా – జమునా తెహజీబ్" కి పేరు గాంచింది. మైనారిటీల ప్రయోజనాలను పరిరక్షించడం నా ప్రభుత్వ బాధ్యత. ఈ దిశగా వారికి **12** శాతం రిజర్వేషన్‌ను కల్పించడానికి మేము కట్టుబడి ఉన్నాం. మైనారిటీల సంక్షేమం కోసం మేము గతంలో ఎన్నడూ లేనంత వార్షిక బడ్జెటు రూ. **1000** కోట్ల మొత్తాన్ని కల్పిస్తున్నాం. **1927**లో మహాత్మా గాంధీ హైదరాదులోని వి.వి. కళాశాలలో ప్రసంగిస్తూ, "సహనం, సామరస్యంతో కూడిన సమ్మిళిత తెలంగాణ సంస్కృతి" అన్న ప్రశంసను నేను గుర్తు చేసుకుంటున్నాను. ఉర్దూ భాషను పరిరక్షించడం కోసం మేము తగిన చర్యలు తీసుకుంటాం.

పేదలకు ఇచ్చే పింఛను ఎటువంటి ప్రయోజనం చేకూరని కొద్దిపాటి మొత్తంగా వుండకూడదు. ఈ సంవత్సరాలలో అన్ని అవసరాలను తీర్చని విధంగా పింఛను మొత్తం చాలా తక్కువగా ఉన్నప్పటికీ పేదవారికి పింఛనును సమకూర్చుతున్నాం. ఇప్పుడు నా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా వికలాంగులకు రూ. **1500/-**ల నెలవారీ పింఛనును ఇస్తుంది. పేదల సంక్షేమం నిమిత్తం ప్రత్యేక శ్రద్ధతో వృద్ధులకు రూ.**1000/-**ల నెలవారీ పింఛనును మేము ప్రవేశపెడతాం. రూ.**1000/-**ల నెలవారీ పింఛనును అనాథ మహిళలు సైతం అందుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న బీడీ కార్మికులకు నెలకు రూ. **1000/-**ల భత్యాన్ని చెల్లించడమవుతుంది.

కనీస ప్రజావసరాలలో ఇల్లు ఒకటి. పేదల కోసం చక్కని గృహనిర్మాణం చేపట్టాలను కుంటున్నాం. ప్రతి యూనిట్‌లో ప్రత్యేక స్నాన, టాయిలెట్ సదుపాయాలతో రెండు పడక గదులు, హాలు, వంటగది వుంటాయి. తద్వారా వాటిలో నివసించే ప్రతి కుటుంబం ఆత్మగౌరవం, ఆత్మస్థైర్యంతో జీవించగలుగుతారు. ఒక్కొక్క ఇంటిని మూడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించడమవుతుంది.

నా ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలలో ఒకటి ప్రొ॥ జయశంకర్‌గారి విజన్ మార్గదర్శకాలతో విద్యా వ్యవస్థను మార్పు చేయడం. పేద విద్యార్థులందరికీ ఇంగ్లీషు మీడియంలో సి.బి.ఎస్.ఇ. సిలబస్‌తో నా ప్రభుత్వం "కేజి" నుండి "పీజి" వరకు నిర్బంధ, ఉచిత విద్యను కల్పించడానికి కట్టుబడి ఉంది.

అదేవిధంగా, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎనలేని పాత్ర పోషించినట్టి జర్నలిస్టుల కోసం **10** కోట్ల రూపాయల కార్పస్‌తో ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడమవుతుంది.

"తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు" ఉద్యమంలో న్యాయవాదులు గట్టిగా నిలబడినందున వారి సంక్షేమం కోసం **100** కోట్ల రూపాయల కార్పస్‌తో ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడమవుతుంది.

ఆర్.టి.సి. కార్మికులు, సింగరేణి కాలరీల కార్మికులు, నిర్మాణ రంగంలో ఉన్న కార్మికులు ప్రభుత్వ సంక్షేమ చర్యలలో లబ్ధిదారులుగా ఉంటారు.

తెలంగాణ రాష్ట్రంలో తిరుగుతున్న ఆటో రిక్షాలకు పన్ను మినహాయింపు ఇవ్వడ మవుతుంది. ఆటోవాలాలకు అదేవిధంగా నిర్మాణ రంగంలోని కార్మికులకు ప్రమాద బీమాను కూడా అందించడమవుతుంది.

అధిక సంఖ్యలో మిడిల్-ఈస్ట్, నార్త్ ఆఫ్రికాలకు వలస వెళ్లిన యువత ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అందుచేత, అట్టి ప్రవాస భారతీయుల సమస్యలను పరిష్కరించడానికి నా ప్రభుత్వం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తుంది. గల్ఫ్ ప్రాంతంలోని కార్మికుల సంక్షేమం, అదేవిధంగా వారి పునరావాసం కోసం మేము ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తాం.

నా ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులందరికీ హెల్త్ కార్డులతోపాటు ఒక ప్రత్యేక తెలంగాణ ఇంక్రిమెంటును ఇస్తుంది. ఉద్యోగి – స్నేహపూర్వక పరిపాలనా సంబంధం కలిగివుంటుందని స్పష్టం చేస్తున్నాను. తెలంగాణ పునర్ నిర్మాణంలో ఇది ఉద్యోగులలో, ప్రజలలో స్నేహపూర్వక సంబంధాన్ని ప్రేరేపిస్తుందని నమ్ముతున్నాను.

మన జనాభాలో మహిళలు సుమారు **50** శాతం ఉన్నారు. ఒక అవకాశాన్ని ఇచ్చినట్లయితే వారు ఏ రంగంలోనైనా నైపుణ్యం సాధించగలరని చరిత్ర నిరూపించింది. వ్యవసాయం నుండి రాజకీయ నాయకత్వం వరకు వారు విజయవంతంగా నిర్వహించలేని రంగం ఏదీ లేదు. నిజామాబాద్ జిల్లాకు చెందిన గ్రామీణ బాలిక మలావత్ పూర్ణ ఇటీవల విజయవంతంగా ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడమే ఇందుకు తాజా ఉదాహరణ.

కుటుంబ వ్యవస్థకు ఆధారంగా ఉంటున్నప్పటికీ, వారిలో కొందరు బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, గృహ హింస, యాసిడ్ దాడులు మరియు ఇతర సామాజిక దురాగతాలకు బలవుతున్నారు. కుటుంబాన్ని మరియు సమాజాన్ని పటిష్ట పరిచేందుకు మహిళలకు అధికారం ఇస్తేనే తప్ప ఏ దేశం కూడా అభివృద్ధి చెందలేదు. అందువల్ల, మహిళల సంక్షేమం కోసం విస్తృత కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాం. మహిళల రక్షణ

మరియు భద్రతకు ముఖ్యంగా గృహ హింస నుండి మహిళల సంరక్షణకు సంబంధించిన చట్టాలు పటిష్టంగా అమలయ్యేలా చూడడమవుతుంది. హైదరాబాదు నగరంలో ముఖ్యంగా ఐటి రంగంలో పెద్ద సంఖ్యలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినులను దృష్టిలో పెట్టుకొని, పటిష్ట భద్రత మరియు శాంతిభద్రతల నిర్వహణపై దృష్టి పెట్టే విషయానికి నా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. ఉద్యోగం చేస్తున్న మహిళల కోసం హైదరాబాదును రేయింబవళ్లు ఒక సురక్షిత ప్రదేశంగా చేయడానికి కృషిచేస్తాం. ఇతర మాటల్లో, జాతి నిర్మాణంలోని అన్ని అంశాలలో సమర్థవంతమైన పాత్ర పోషించేందుకు వారిని సమర్థవంతులని చేసి, ప్రోత్సహించాలనేదే మా ప్రయత్నం.

జనాభాలో ఎక్కువ భాగం జీవనోపాధి కోసం వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నందున ప్రధాన వృద్ధి రంగాలైన వ్యవసాయం, సాగునీరు, విద్యుత్తు రంగాల సత్వర పురోగతికి నా ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహించాలని నిర్ణయించింది.

రుణ భారాన్ని తగ్గించడానికి ప్రారంభ చర్యగా కొత్త ఆశను చిగురింపజేసేందుకు ప్రతి రైతుకు లక్ష రూపాయల వరకు పంట రుణమాఫీని అమలు చేయడమవుతుంది. అంతేగాక, వ్యవసాయ ట్రాక్టర్లు, ట్రాలీలకు పన్ను మినహాయింపును కల్పించడమవుతుంది. సాగు సంబంధ ఒత్తిడితో నిస్సహాయ స్థితిలో రైతులు వున్న ప్రాంతాలను గుర్తించి, తగిన కౌన్సిలింగును ఇవ్వడంకోసం బృందాలను పంపడమవుతుంది.

మహత్తర పరిశోధన, అభివృద్ధితో ఈ రంగానికి మద్ధతు ఇవ్వడానికిగానూ ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడమవుతుంది. క్షేత్రంలో వ్యవసాయ శాఖ అధికారులు భూసార పరీక్షలను చురుకుగా నిర్వహించి సముచిత పంటలు వేయాల్సిన అవసరం గురించి ప్రతి రైతుకు సూచిస్తారు. భూసార పరీక్ష డేటా స్థితిని పట్టికలో రూపొందించి, మండలవారీగా నిర్వహించడమవుతుంది. నిర్దిష్ట పంట-కాలనీలుగా తెలంగాణాను అభివృద్ధి చేయడానికి ఈ శాస్త్రీయ డేటాపై ఆధారపడి స్థూల ప్రణాళికను రూపొందించడమవుతుంది. రైతులకు మద్ధతు తెలిపి ప్రోత్సహించడానికి విత్తన సరఫరా, ఎరువుల నుండి ప్రారంభించే ప్రతి దశలోను, క్షేత్ర యాంత్రీకరణ ఉపయోగం కోసం ఇన్‌పుట్ సబ్సిడీని సమకూర్చడమవుతుంది. అత్యంత నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేయడానికి తెలంగాణ భూమి బాగా అనువుగా ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు గుర్తించినందున "భారత విత్తన భాండాగారంగా" తెలంగాణాను మార్చేందుకు వీలుగా అత్యంత నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేసేందుకు, రైతులను ప్రోత్సహించడానికిగాను చర్యలు తీసుకోవడమవుతుంది.

ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌ను ప్రభుత్వం నివారిస్తుంది. ఆధునిక వ్యవసాయ పరికరాల కొనుగోలు కోసం రైతులకు సబ్సిడీలను ఇవ్వడమవుతుంది. గ్రీన్ హౌస్ సాగు పద్ధతులను అనుసరించే రైతులకు తగినంత సబ్సిడీని కూడా ప్రభుత్వం ఇస్తుంది.

ప్రభుత్వం నిజామాబాదులో చెరకు పశోధన కేంద్రాన్ని, నిజామాబాదు జిల్లా, మోర్తెలో పసుపు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుంది. వ్యవసాయ రంగాన్ని పటిష్టపరచడం కోసం ఉద్యానవన విశ్వవిద్యాలయాన్ని కూడా ఏర్పాటు చేయడమవుతుంది.

దేశ కోళ్ళ పరిశ్రమలో మూడింట ఒక వంతు పరిశ్రమలు తెలంగాణాలోనే ఉన్నాయని తెలియజేయడానికి నేను గర్విస్తున్నాను. ఈ పరిశ్రమను మరింతగా బలోపేతం చేయడానికి, భారీ స్థాయిలో కోళ్ళ పరిశ్రమను చేపట్టడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, రైతులకు ప్రోత్సాహకాలను సమకూర్చడమవుతుంది.

తెలంగాణాలో గోదావరి, కృష్ణా వంటి విస్తారమైన నదులు ఉన్నాయి. వాటి ఉప-నదులు, వాగులు రాష్ట్రమంతటా ప్రవహిస్తున్నాయి. సమగ్ర సాగునీటి సామర్థ్యాన్ని పెంపొందించడానికి, వ్యవసాయంపై ఆధారపడి ఉన్నప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక లక్ష ఎకరాలకు వర్తింపచేస్తూ లక్షల ఎకరాల బీడు భూమిని సాగు క్రిందకు తీసుకు రావడానికి రాష్ట్రమంతటా నీటి వనరులను మేము పూర్తిగా వినియోగించుకోవాలి. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు పెండింగులో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి నాప్రభుత్వం దృష్టిసారిస్తుంది. ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టు హోదాను కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వం కోరుతుంది.

నా ప్రభుత్వం మహబూబ్‌నగర్‌లో పెద్ద పెద్ద భూభాగాలను సాగుచేయడానికి, హైదరాబాదుకు త్రాగునీటిని సరఫరా చేయడానికి అదనంగా రంగారెడ్డి జిల్లాలోని పశ్చిమ ప్రాంతాలకు సాగునీటి అవసరాలను తీర్చడానికి పాలమూరు ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టును చేపట్టాలని ప్రతిపాదిస్తున్నది. మహబూబ్‌నగర్‌లోని గుర్రంగడ్డ నుండి వరంగల్లులోని పాకాల చెరువుకు ప్రవహిస్తున్న జూరాల-పాకాల గురుత్వాకర్షణ జలాలు మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్ జిల్లాలగుండా ప్రవహిస్తున్న ప్రాంతాలను సాగు చేయడానికి సహాయపడతాయి. పైన పేర్కొన్న సాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయడానికి గానూ సత్వర సర్వే చేపట్టడమవుతున్నది.

గొలుసుకట్టు చెరువులు, ఆనకట్టలు, కుంటలను పునరుద్ధరించి, పటిష్టపరిచి, సాగునీటి వ్యవస్థలో వాటిని అనుసంధానం చేయడంపై ప్రత్యేక దృష్టిని సారిస్తూ తెలంగాణ అంతటా చిన్నతరహా సాగునీటిపై నా ప్రభుత్వం తగిన దృష్టిని పెడుతుంది.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం విద్యుత్తు కొరతను ఎదుర్కొంటున్నది. థర్మల్ విద్యుత్తు స్థాపిత సామర్థ్యం **2,283** మెగావాట్లు, జలవిద్యుత్తు స్థాపిత సామర్థ్యం **2,157** మెగావాట్లు. ఈ పరిస్థితిని మెరుగుపరచడానికి ఎన్.టి.పి.సి.చే **4000** మెగావాట్ల విద్యుత్తు ప్లాంటును ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం క్రింద చేసిన హామీని నెరవేర్చే నిమిత్తం నా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఈ విషయంలో సంప్రదిస్తుంది. అవసరమైన భూమిని, నీటిని రాష్ట్రప్రభుత్వం సమకూరుస్తుంది. ప్రైవేటు రంగానికి అదనంగా జెన్కో ద్వారా **6,000** మెగావాట్లను ఉత్పత్తి చేయాలని మేము యోచిస్తున్నాం. రాబోయే **3** సంవత్సరాలలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి విద్యుత్తును కొనుగోలు చేసి సరఫరా చేయడానికి గానూ యుద్ధ ప్రాతిపదికన అవసరమైన గ్రిడ్ లైన్లు, పంపిణీ నెట్‌వర్క్‌లను మేము ఏర్పాటు చేస్తాం. ఇటువంటి అన్ని సమన్వయ చర్యలతో తెలంగాణను మిగులు విద్యుత్తు రాష్ట్రంగా తయారుచేస్తాం.

ప్రజారోగ్యాన్ని పటిష్టపరచడానికి తీసుకునే చర్యలలో భాగంగా నా ప్రభుత్వం అన్ని జిల్లాలలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేస్తుంది. అన్ని ప్రైమరీ, సెకండరీ స్థాయి ఆసుపత్రులలో తగినంత పడకల సామర్థ్యాన్ని కల్పించడమవుతుంది. ప్రస్తుతమున్న **108,104** సర్వీసులను పటిష్టపరచి, నిర్వహించడమవుతుంది.

ఆర్థిక వ్యవస్థకు అవసరమైన పరిపుష్టిని ఇచ్చే విధంగా ఉత్తమమైన పారిశ్రామిక విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తుంది. సింగిల్ విండో క్లియరెన్స్ అనే ఒక నమూనా వ్యవస్థను అమలులో ఉంచడమవుతుంది. అవినీతిరహితంగా, సామర్థ్యత గల పెట్టుబడి దారులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా రాబోయే ప్రాజెక్టులకు త్వరితగతిన క్లియరెన్స్ ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారి కార్యాలయానికి అనుబంధంగా ఒక "ప్రత్యేక చేజింగ్ విభాగాన్ని" ఏర్పాటు చేయడమవుతుంది.

తమిళనాడులోని తిరుపూర్ మాదిరిగా వరంగల్, సిరిసిల్లను అభివృద్ధి చెందే చేనేత పారిశ్రామిక కేంద్రాలుగా మార్చడానికి, సదరు స్థలాలలో నూలు, పట్టు కేంద్రాలను ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఉద్యోగ అవకాశాలను పెంపొందించడం కోసం హైదరాబాదు, వరంగల్ మధ్య ఒక పారిశ్రామిక కారిడార్‌ను అభివృద్ధి చేయడమవుతుంది.

రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని **13**వ షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా కాజీపేట వద్ద రైల్వే కోచ్ ఫ్యాక్టరీనొకదానిని ఏర్పాటు చేయడం కోసం రైల్వే మంత్రిత్వ శాఖతో సంప్రదిస్తున్నాం.

పారిశ్రామిక ప్రాంతాలలో శీఘ్ర ప్రగతిని సాధించడమే కాకుండా లక్షలాది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కూడా కల్పించాలన్న ఉద్దేశంతో పైన పేర్కొన్న అన్ని చర్యలను చేపట్టడమవుతున్నది. తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పటిష్టవంతమవుతుంది.

తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదు నగరం **400** సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగి ఉన్నది. ప్రపంచంలో మరియు భారతదేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు విభిన్న సంస్కృతులతో కాస్మోపాలిటన్ సిటీగా చేస్తూ హైదరాబాదును వారి నివాసంగా చేసుకున్నారు. అందుచేత ఈ నగరాన్ని "గంగా జమున తెహజీబ్ నగరం" గా వర్ణించడమయింది.

మా ప్రభుత్వం హైదరాబాదును ఒక విలక్షణమైన బ్రాండ్ ఇమేజ్‌తో ఒక ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలనుకుంటున్నది. మూసీ నది, జంటనగరాలలోని నీటి వనరులను శుద్ధి చేయడం, పరిరక్షించడం వంటి వివిధ చర్యలను చేపట్టడమవుతుంది. దీనికి అదనంగా పైపుల ద్వారా త్రాగునీరు, భూగర్భ మురుగు పారుదల విధానాలు, వరదనీటి మురుగు ప్రవాహ విధానాలు, చెత్తను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, పరిష్కరించడం వంటి ప్రాథమిక అవసరాలు, కాలుష్య నియంత్రణ,పారిశుద్ధ్య నిర్వహణకు సహకరిస్తాయి. తద్వారా హైదరబాదు పచ్చదనం, పరిశుభ్రతతోను, కాలుష్యరహితంగాను ఉంటుంది.

నిర్ధిష్ట మాస్టర్ ప్లాన్ల ప్రకారం ప్రణాళికాబద్ధమైన శాటిలైట్ టౌన్‌షిప్‌ల ఏర్పాటు ద్వారా మురికివాడలు లేని పట్టణ సమ్మిళిత హైదరాబాదుగా చేయడానికి మేము కృషి చేస్తాం. ఇది నిరుపేద వర్గాలకు, అదృష్టనగరమైన భాగ్యనగరికి మెరుగైన భవిష్యత్తును ఆశిస్తూ వచ్చే వలసదారులకు వసతి కల్పిస్తుంది. మెల్‌బోర్న్, వియన్నా, వాంకోవర్, టోరెంటో మొదలైనటువంటి "ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన నివాసిత నగరాలలో" ఉత్తమమైనదిగా చేర్చుతూ అంతర్జాతీయ ఏజెన్సీలతో సంప్రదించి దూరదృష్టితో తయారు చేసిన మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఎక్స్‌ప్రెస్‌వేస్, రాపిడ్‌మాస్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్, దేశీయ విమానాశ్రయాలు వంటి స్థానిక నివాసిత సౌకర్యాలు రూపొందించడం ద్వారా ప్రతి విదేశీ ప్రయాణికుడికి ఆహ్లాదం కలిగే విధంగా ప్రణాళిక చేయడమయింది. ఒక్కముక్కలో చెప్పాలంటే హైదరాబాదు నగరంలో స్థిరత్వం, చక్కని ఆరోగ్య సంరక్షణ, సంస్కృతి, పర్యావరణం, విద్య, మౌలిక సదుపాయాలు ఉండేలా నా ప్రభుత్వం దృష్టి సారిస్తుంది.

హైదరాబాదులో ప్రతిష్ఠాత్మక ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్‌వెస్ట్‌మెంట్ రీజియన్ ఐ.టి.ఐ.ఆర్.) అమలుతో తెలంగాణలో ఐ.టి. రంగాన్ని మార్పు చేయడమవుతుంది. మొత్తం మీద, వచ్చే పది సంవత్సరాలలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా మన యువత

కోసం 52 లక్షల ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా రాష్ట్రంలో వివిధ యూనిట్లలో రూ. 2.13 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడమవుతుంది. విస్తరించిన ఆర్థిక వ్యవస్థలో లాభదాయక అవకాశాలను కల్పించడం కోసం ఒక నైపుణ్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయడమవుతుంది.

భారతదేశంలోని ఫార్మా ఉత్పత్తిలో తెలంగాణ 1/3 వంతు వాటాను కలిగివుందని సభకు తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నాను. ఈ పెరుగుదలను కొనసాగిస్తూ, మరింతగా పెంపొందించడానికి ప్రస్తుతమున్న ఫార్మా, బయోటెక్, ఇతర పరిశ్రమ విస్తరణపై మా ప్రభుత్వం దృష్టిని సారిస్తుంది. ఫార్మా నగరాన్ని శాటిలైట్ టౌన్‌షిప్‌లలో ఒకటిగా అభివృద్ధి పరచాలని మేము అభిలషిస్తున్నాం. పూర్తి కాలుష్య నిర్వహణ ఉండేందుకు దీనిలో ప్రభుత్వం నిర్వహించే వ్యర్థాల శుద్ధి సేవలు ఉంటాయి. రాబోయే సంవత్సరాలలో ఈ రంగంలో మరింత పెట్టుబడులను ఆకర్షించడానికి ఇది దోహదపడుతుంది.

సురక్షితమైన ప్రాంతంగాను, ఆకర్షణీయమైన పెట్టుబడి గమ్యస్థానంగాను హైదరాబాదును తీర్చిదిద్దడానికి మా ప్రభుత్వం శాంతిభద్రతల అంశానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. అందుచేత, లండన్, న్యూయార్క్ నగరాలలో మాదిరిగానే దీనిని సురక్షితమైన నగరంగా చేయడానికిగాను పట్టణ పరిధి అంతటికీ వర్తింపచేస్తూ సీసీ కెమేరాలు, ఇతర ఆధునిక యంత్రసాధనాల నెట్‌వర్క్‌తో నిరంతర నిఘా క్రింద ఉంచడమవుతుంది. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏదేని నేరం విషయంలో కఠినంగా వ్యవహరించడమవుతుంది. సమాజంలో అశాంతి లేదా క్రమరాహిత్యపు ఏదేని చర్యకు బాధ్యులైన వారిపై ఎటువంటి భయం లేదా అనుకూలత లేకుండా చర్య తీసుకోవడమవుతుంది.

ఎన్నికైన ప్రజాప్రతినిధులు ముఖ్యంగా ఎం. ఎల్.ఏ.లు, ఎం.పి.లు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉన్నప్పుడు క్షేత్ర, గ్రామ స్థాయిలో మెరుగైన పరిపాలన సాధ్యపడుతుందని మా ప్రభుత్వం విశ్వసిస్తున్నది. ఈ విషయాన్ని సాధ్యపరచడానికి గాను వారిని ఆయా నియోజకవర్గాలలో శాశ్వత కార్యాలయ-నివాసాల నిర్మాణాన్ని చేపట్టాలని మేము ఉద్దేశిస్తున్నాం. ఈ సౌకర్యం ద్వారా ప్రజలు వారికి అవసరమైన సందర్భాలలో వారి ఎం.ఎల్.ఏ, ఎం.పి.లను కలుసుకోవడానికి సాధ్యపడుతుంది.

ప్రజాస్వామ్య పరిపాలన స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకొని, పౌర సమాజం నుండి నైపుణ్యతలను తీసుకుంటూ మా ప్రభుత్వం ఒక రాష్ట్రస్థాయి సలహామండలిని ఏర్పాటు చేయాలని నిశ్చయించింది. అంతేగాక, మేధావులు, మీడియా ప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు సామాజికవేత్తలు, వివిధ వృత్తి నైపుణ్యత కలిగినవారు మరియు ఇతరులు ఈ రాష్ట్ర సలహా మండలిలో భాగంగా ఉంటారు.

భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఎటువంటి పక్షపాతం లేకుండా తెలంగాణలోని నివాసితులందరినీ సమానంగా ఆదరించడమవుతుందని ఇందుమూలంగా నేను హామీ ఇస్తున్నాను.

సంక్షిప్తంగా, తెలంగాణ రాష్ట్ర పరిపాలనా స్ఫూర్తి.

**"సర్వజనహితయా – సర్వజన సుఖయా"**

జైహింద్

మాన్యశ్రీ అధ్యక్షా,
స్పీకర్ మహోదయా,
గౌరవ సభ్యులారా !

తెలంగాణ రాష్ట్ర ఉభయ సభల తొలి చారిత్రక సమావేశంలో ప్రసంగించడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ చిరస్మరణీయ సందర్భంలో కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులకు అభినందనలు, పరిషత్తు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

It is indeed a modentous occasion today as it marks the realization of the dreams of crores of Telanganites who made relentless efforts and agitations over several decades.

At the same time, my Government cannot forget the sacrifices of hundreds of youngsters who played a key role in the last one and half decade long movement for achieving statehood for Telangana. They loved their Telangana so much that they didn't bother about their career, studies and even sentiments of their parents. For them the driving force was only a belief that crores of fellow Telanganites would have a bright future with their 'little sacrifice' of career and even lives.

No one can measures the value of the sacrifices of these sons and daughters of the soil. Keeping in mind their sacrifice for the cause of Telangana, my Government is determined to extend Rs. 10 lakh as monetary assistance to each of the be reaved families. Besides, Government job would be provided to one eligible personin each such family.Cultivable land would be provided in case the family is involved in farming, apart from housing, to the needy, along with free education and health care to their family.

My Government believes that graft, particularly political corruption, is the bane of our polity and economy. Unless it is eradicated, the fruits of progress cannot be enjoyed by one and all. Hence, my Government is committed to root out political corruption at any cost. We are implementing a transparent strategy to eliminate graft at all levels.

Considering the social structures in Telangana, my Government is formulating several programmes for the **welfare** of the people. Of course, development is a major goal for any State, but my Government believes that development at the cost of welfare would have little meaning. We are conscious of the fact that lakhs of families are still living below the poverty line and millions of children are not in a position to access good education. It is precisely for the reason that my Government has decided to lay particular emphasis on the welfare of SCs,STs,BCs, Minorities and the poor among other sections of society by spending one lakh crore rupees in the coming five years.

With reference to welfare of SCs, I must share with you all that expected results couldn't be derived from various SC welfare programmes in the past. Hence, my Government is now keen to see that fruits of all those schemes are enjoyed by the deserving. In order to see that their eyes are filled with sparks of ecstasy, my Government would allocate Rs. 50,000 crores during the next five years. We will create a dedicated wing in the Social Welfare department which will implement the Special Component Plan. We will ensure that not even a single paisa is diverted from the funds meant for SC welfare schemes and that no pilferage is allowed.

Since Tribals constitute a sizeable proportion of the State's population, my Government will provide upto 12% reservation in respect of education and Government employement. We are also keen to confer ST status to Kaithi Lambadas and Valmiki-Boyas. We are aware that there is demand from tribals of plain areas for sanctioning an ITDA for them. We will examine this and take appropriate steps soon. Lambada thandas and Adivasigudems would be reconstituted as Panchayats. As per the AP Reorganization Act, a tribal university, will be established at the earliest, in the state of Telangana.

As BC welfare is equally important for my Government, we have decided to take up comprehensive development of BCs by

spending Rs. 25,000 crore over the next five years, through a fool-proof mechanism. To improve the status of weavers who constitute a major chunk among the BCs, my Government has decided to constitute an expert committee to study the conditions of Toddy tapers, handloom weavers and all other artisans so that appropriate measures could be taken for their development.

Telangana has seen a healthy integration of people belonging to different religions, languages and cultures. People have always lived here in harmony. Telangana is known for its *Ganga Jamuna Tehzeeb*. It is the responsibility of my Government to take care of the interests of minorities. In this direction we are committed to provide upto 12% reservation to them. We are going to provide an unprecedented annual allocation of Rs. 1000 crores budget for the welfare of minorities. I am reminded of how Mahatma Gandhi praised *"the composite culture of Telangana enriched by tolerance and harmony"* in 1927, in his address at V.V. College, Hyderabad. We will take appropriate steps for preservation of Urdu language.

Pension to the needy cannot be a meager amount serving no purpose. All these years, we have claimed to provide pensions to the poor, through the quantum of the pension is most insufficient to make month ends meet. Now, as part of the welfare measures, my Government will provide a monthly pension of Rs. 1500 to the physically handicapped. As a special care towards the welfare of the poor, the meek and the weak, we will introduce a monthly pension of Rs. 1000 to the aged. Even destitute women would get a monthly pension of Rs. 1000. Beedi workers facing financial distress would be paid an allowance of Rs. 1000 per month.

Housing is one of the basic needs of people. We wish to take up dignified housing for the poor. Each unit would have two bed rooms, a hall and a kitchen, with separate bath and toilet facilities so that every family dwelling in them could live with self-respect and confidence. This model would be constructed at a cost of upto Rupees Three lakh per house.

One of the thrust areas of my Government is to modify the education system on the lines of Prof. Jayashankar's vision. My Government is committed to provide compulsory and free education from **KG to PG** wih CBSE syllabus in English medium to all needy students.

A welfare fund will be constituted with a corpus of rupees 10 crores for journalists whose role in achiving Telangana State was immense.

A welfare fund with a corpus of rupees 100 crores would be set up for welfare of lawyers as they stood like a rock during the movement for the formation of Telangana State.

Beneficiaries of the Government's welfare measues include RTC workers, workers of Singareni Collieries and workers involved in construction sector.

Auto rickshaws plying in Telangana State will be exempted from tax. Accident Insurance will also be extended to them as well as workers in construction sector.

A large number of youth who has migrated to the Middle-East and North Africa are facing problems. Hence, my Government will set up a special wing to addess the problems of such non-resident Indians. We will draw up special plans to ensure the welfare of workers in the Gulf region as well as their rehabilitation.

My Government will extend a special Telangana increment to all the Government employees, along with health cards to them. Let me make it clear that we would like to have an employee-friendly governance. I am confident that this would motivate employees to be public-friendly to rebuild Telangana.

Women constitute about 50% of our population. History provided that they could excel in any area provided an opportunity is given. From farming to political leadership, there is no area which they couldn't handle successfully. We have the latest example of a village girl Malavath Poorna of Nizamabad district successfully climbing up the Everest recently.

Despite being the bedrock of the institution of family, some of them are becoming victims of social evils such as child marriages, dowry harassment, domestic violence, acid attacks and so on. No Country can prosper unless women power is harnessed. Therefore, we are charting an elaborate programme for the welfare of women. Strict enforcement of laws regarding women's safety and security, particularly the protection of women from domestic violence will be monitored. Keeping in mind the large number of women employees working in Hyderabad city, particularly in IT sector, special focus on tight security and

maintenance of law and order will be the priority of my Government. We will work hard to make Hyderabad a safe heaven for working women, round the clock. In other words, our endeavour is to capacitate them and encourage them to play an effective role in all aspects of nation-building.

As majority of the population is dependent on **agriculture** and allied sectors for their livelihood, my Government is determined to pay utmost attention to the rapid progress of agriculture, irrigation and power sectors, which are the principal growth engines.

As an initial measure to reduce debt burden and to bring fresh hope and vigour a waiver or crop loan upto Rupees one lakh to each farmer will be implemented. Also, tax exemption will be provided to agriculture tractors and trolleys. Areas of agrarian stress will be identified where farmers are distressed and teams will be sent for appropriate counselling.

In order to support this sector with path breaking research and development, an agricultural university will be established. On field, the agriculture department officials will actively conduct soil tests and advise every farmer about the need to grow appropriate crops. The status of soil-test-data will be tabulated and maintained mandal-wise. On the basis of this scientific data, macro plan will be formulated in order to develop Telangana into specific **crop colonies.** To support and encourage farmers, input subsidy will be provided at every step starting from seed supply, fertilizers and for the use of farm-mechanization. As agricultural scientists have found the agro-climate of Telangana best suited for producing high-quality seeds, steps would be taken to encourage farmers to produce seeds of high quality so as to transform Telangana into ‘Seed bowl of India’.

The Government would prevent black marketing of fertilizers. Government would also offer adequate subsidy to farmers who adopt greenhouse cultivation methodologies.

The Government will set up a sugarcane research centre in Nizamabad and a turmeric research centre in Mothe, Nizamabad district. A horticulture university will also be set up to stregthen the agriculture sector.

I am proud to inform that one third of the nation's poultry industry is located in Telangana. To further boost this industry, incentives would be provided to entrepreneurs and farmers to take up poultry farming on large scale.

Telangana is blessed with bountful rivers like Godavari and Krishna, whose tributaries and streams criss-cross the State. We have to make full use of the water resources across the State to increase the overall **irrigation** potential and bring lakhs of acres of parched land under cultivation, covering one lakh acre in each and every Assembly constituency, which is dependent on agriculture. To reach this target, my Government will focus on completion of all pending projects expeditiously. The Government will persuade the Central Government to accord National Project status to Pranahita-Chevella project.

My Government proposes to take up Palamuru Lift Irrigation Project, to cultivate large chunks of land in Mahabubnagar and to cater to irrigation water requirement fo western parts of Rangareddy District, in addition to supply of drinking water to Hyderabad. The Jurala-Pakala gravity waters flowing through Gurramgadda in Mahabubnagar to Pakala tank in Warangal, passing through Mahabubnagar, Nalgonda and Warangal districts, will help to irrigate these regions. An immediate survey will be taken up in order to establish the above mentioned irrigation system.

My Government will give due emphasis on minor irrigation in entire Telangana, laying particular emphasis on restoration and strengthening of chain link tanks, anicuts and ponds, interlinking them with irrigation systems.

Presently Telangana State is facing **power** shortage. Thermal power installed capacity is 2,283 megawatts and Hydel power installed capacity is 2,157 megawatts. In order to improve the situation it is planned to takeup the issue with Government of India to fulfill the commitment made under State Reorganization Act to set up a 4000 megawatt power plant by NTPC. Requisite land and water will be provided by the State Government. In addition through the private sector we plan to generate 6,000 megawatts through GENCO. We will establish on war footing the requisite grid lines and distribution networks, in order to

purchase and supply power from the state of Chattisgarh within the next 3 years. With all these coordinated efforts we will make Telangana, a surplus power State.

As part of efforts to tone up **public health**, my Government will establish Super Specialty Hospitals in all districts. Adequate bed capacity would be added in all primary and secondary level hospitals. The existing 108 and 104 services will be strengthened and operationalized.

Telangana will formulate the best industrial policy which will give the required boost to the economy. A model system of **single window clearance** will be put in place. A 'Specal Chasing Cell' (SCC) will be attached to Chief Ministers Office to give speedy clearances to the upcoming projects with zero corruption and no harassment to potential investors.

We would like to establish a cotton and silk hub in Warangal and Sircilla on the lines of Tirupur of Tamilnadu which will transform these towns into thriving textile industrial centres. An industrial corridor will be promoted between Hyderabad and Warangal to boost employment opportunities.

We will pursue with the Railway Ministry to set up a railway coach factory at Kazipet as mentioned in the 13th Schedule of the State Reorganization Act.

The objective of all the foregoing measures is to not only achieve rapid progress in industrial areas, but also provide employment opportunities to lakhs of unemployed youth, in turn strengthening the state economy.

Hyderabad city, the capital of Telangana State, has more than 400 year long history. People from various parts of the globe and India, have made Hyderabad their home, making ia cosmopolitan city where diverse cultures thrive. For the same reason, this city was described as a city of **"Ganga-Jamuna Tahzeeb".**

My Government would like to transform Hyderabad into a world-class city with a district brand image. Various steps such as cleaning and protection of Musi River and other water bodies of the twin cities will be taken up. In addition, basic requirements such as piped drinking water, underground drainage systems and storm water sullage systems, scientific collection and

clearance of garbage will ensure control of pollution and maintenance of sanitation leading to a Clean-Green-Pollution free Hyderabad.

We will strive to make Hyderabad a slum-free urban conglomerate by establishing planned satellite townships as per their specific master plans which will accommodate those poorer sections and migrants who come in search of a better future to the city of fortune, **Bhagyanagari.** To make it a delight for any international traveller and for local residents facilities like expressways, Rapid Mass Transport Systems, Domestic airports are planned to be undertaken strictly as per a visionary master plan, prepared in consultation with international agencies,incorporating the best of **'most livable cities of the world'** such as Melbourne,Vienna, Vancouver, Toronto etc. In short my Government's vision for Hyderabad is a city of stability, good health care, culture and environment, eduction and infrastructure.

The face of IT sector would be transformed in Telangana with the implementation of the prestigious Information Technology Investment Region(ITIR) project in Hyderabad. In all, Rs. 2.13 lakh crore investment would be channeled into various units in the State opening 52 lakh employment opportunities for our youth, directly or indirectly over the next 10 years. A Skill Development Authority will be set up to provide gainful oppotunities in the expanding economy.

I am proud to inform this August house that Telangana contributes to one third of the Pharma production in India. To keep up this growth and further boost it, my Government will lay emphasis on expansion of existing Pharma, Biotech and other industries. We wish to promote a Pharma city as one of the satellite town ships which will have Government run effluent treatment services to have complete pollution management. This will attract further investments in this sector inthe coming years.

In order to make Hyderabad a safe zone and an attractive investment destination, **Law & Order** will be the top priority for my Government. There would be constant surveillance with a network of CC cameras and other advanced gadgets covering entire urban agglomeration to make it a safe city on the lines of London and New York.Any offence detrimental to the interests of the State, would be dealt with an iron-hand.

Those responsible for any kind of disturbance or disorder in society would be taken to task without fear of favour.

My Government is of the view that better governance is possible at the field and village level if the elected public representatives, particularly MLA's and MP's are easily accessible to people. To facilitate this end, we propose to take up construction of permanent office cum residence in their respective constituenceis. This arrangement will enable people to access their MLA and MP in times of need.

Keeping in view the spirit of democratic governance, my Government would like to constitute a State Advisory Council, drawing its expertise from the civil society. Moreover intellectuals, media representatives, voluntary organizations, social activists, various professionals and others will be part of this State Advisory Council.

**భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఎటువంటి పక్షపాతం లేకండా తెలంగాణలోని నివాసితులందరినీ సమానంగా ఆదరించడమవుతుందని ఇందుమూలంగా నేను హామీ ఇస్తున్నాను.**

## "SARVA JANA HITAYA - SARVA JANA SUKHAYA"

## JAI HIND

After completion of Address by the Hon'ble Governor, the procession was re-formed in the same order and proceeded to the main entrance of the Assembly Hall. As the Hon'ble Governor was leaving the Hall, all the Hon'ble Members rose from their seats.

**(అధికారపక్ష సభ్యులు గవర్నర్ ప్రసంగంపై తమ హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)**

**(తెలుగుదేశం పార్టీ శాసనసభాపక్ష నాయకులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు "రైతుల రుణ మాఫీ గురించి చెప్పండి సార్" అని అన్నారు)**

**(కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి "పోలవరం ఆర్డినెన్స్‌ను రద్దు చేయాలి" అని అన్నారు)**

(The House then adjourned at 11.20 a.m.)

☺☺☺

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."